శివల పద్మ

# నీదీ నాదీ ఒకటే కథ

**ఉదయాన్నే లేచి స్నానం, పూ ముగించుకుని త కీ భర్తకీ కాఫీ కలిపి ఆ కాఫీగ్లాస్ పట్టుకుని ఫోన్ పక్క కి చేరింది వాసవి.**

**ఆరోజు ఆమె నడుపుతున్న స్కూ ల్‌లో ఏన్యువల్ ఫం క్షనుంది.**

**నిన్నటి వరకూ చాలా ఏర్పాట్లు ముగిసినా ఈరోజు టెన్షన్ ఈ రోజుదే.**



ఒక్కొక్కరూ ఒక్కో పని తీసుకుని ... నా ప్రతి ఒక్క పని ఎలా జరిగిందో స్వయంగా ర్య వేక్షించకపోతే ఆవిడకి తోచదు.

దానివలన ఎంత మానసిక వత్తిడి కలిగినా క్షత రబడి వస్తున్న ఆ అలవాటు మాత్రం పోదు

అప్పటికి సతీష్‌చంద్ర భార్యని హెచ్చర స్తనే ఉంటాడు.

''టీమ్ తయారుచేసుకో- పనులు అప్ గించు. ప్రతి చిన్న పనిలోనూ నువ్వు జోక్య చేసుకోవాలని ప్రయత్నించకు. అందువ నువ్వే సమయం నష్టపోతావు'' అని.

ఆ సమయానికి నిజమే అనిపించి బాధ్యత వేరొకరికి అప్పగించి నిశ్చింతా ఉండే తత్వం కాదు ఆవిడది. కొన్ని మన త్వాలు అంతే.

''ఎంతవరకూ వచ్చాయి మీ ఫంక్ష ఏర్పాట్లు?'' అని అడిగాడు సతీష్‌చంద్ర.

''అన్నీ బాగానే జరిగాయి. ఫైనల్‌గా మారు చెక్ చేసుకోవడమే మిగిలింది' యాంత్రికంగా భర్తకి సమాధానం చెప్పి ఆమె మనసు అక్కడ లేదు.

మూడేళ్ల క్రితం ఉన్న దేశాన్ని, కన్నవారి విడిచి విదేశాలకు వెళ్లి అక్కడే స్థిరపడి కొడుకు హరీష్ దగ్గర ఉంది.

ఈ రోజు హరీష్ పుట్టినరోజు. మనసెం గానో లాగుతోంది. ఒక్కసారి వాడిని చూ లని...

ఎంత కంట్రోల్ చేసుకున్నా చాలా తపన ఉంది.

ఒక్కోసారి తనకే అర్థం కాదు ఎందుకో కానీ చాలా గాఢంగా కలుగుతుంది వాడి చూడాలనే కోరిక.

కానీ అవకాశం లేదు కనుక బలవంతాన మ సుని వేరే విషయం మీదకి మళ్లించి ఊహని మరిచిపోవడానికి ప్రయత్నిస్తుంది.

ఒక్కోసారి ఉక్రోషంగా ఉంటుంది.

వాడు నా కొడుకు...నేను కని పెంచితేనే ంత వాడు అయ్యాడు. వాడిని నేనెందుకు ాడ లేను? అని.

ఆ ఉక్రోషంతో ఏడుపు వస్తుంది.

అనునయించబో యిన భర్తపై విరుచుకుపడు తుంది.

కొంతసేపటికి ి నార్మల్ కాలేదు.

ఈ ఒంటరిత భరించలేకే ఓ స్కూల్ ఓపెన్ చేసింది.

పసిపిల్లలకి ఇచ్చే పర్సనల్ అటెన్షన్ వలనో, వాళ్లకి నచ్చే విధంగా వాతావరణం ఉండడం వలనో చాలా కొద్దికాలంలోనే ఆ స్కూల్ మంచి పేరు సంపాదించుకుంది.

కొడుకు అంటే ఉండే మమకారంతో అతడి పుట్టిన రోజునాడే ప్రారంభించింది.

కనుక ప్రతి ఏడూ దాన్నే ఏన్యువల్ డేగా చేసి ఫంక్షన్ చేసుకుంటోంది. కనీసం ఆ హడావు డిలో ఈ బాధ గుర్తుకి రాదని.

కానీ ప్రతిసారీ గుర్తుకి వస్తూనే ఉంటుంది. మనసు కాసేపైనా కలత పడుతూనే ఉంటుంది.

గంటలో తయారై స్కూల్‌కి వెళ్లి ఒకసారి ఏర్పాట్లన్నీ చూసుకుని సంతృప్తిగా అనిపించా తన రూమ్‌కి వచ్చింది వాసవి.

రివాల్వింగ్ చైర్‌లో కూర్చుని తల వెనక్కి వాల్చి కళ్లు మూసుకుంది.

మనసంతా ఏదో తెలియని అశాంతి- శూన్యత.

ఏదో ఫోన్ కాల్ చేద్దామని కళ్లు తెరిచిన వాసవి ఎదురుగా కిటికీ అవతల పూలమొక్కల మధ్య ఒంటరిగా కూర్చున్న జయంత్‌ని చూసి చకితురాలైంది.

జయంత్! ఆమె ఫ్రెండ్ పూర్ణ మనవడు

వీడిలా ఒంటరిగా ఇక్కడెందుకు కూర్చున్నాడు? వాసవి లేచి కిటికీ దగ్గరకు వెళ్లి వాడిని లోపలకి పిలిచింది.

ప్రిన్సిపాల్‌గానే కాక బామ్మగా కూడా పరిచయం ఉండడంతో జయంత్‌కి వాసవి దగ్గర చనువుంది.

''ఏరా నాన్నా! అక్కడ ఒంటరిగా ఎందుకు కూర్చున్నావు?'' పరీక్షగా వాడి వంక చూస్తూ అడిగింది.

కొద్ది క్షణాలు వాడు సమాధానం ఏమీ చెప్పలేదు. వాసవి మళ్లీ రెట్టించింది.

''అక్కడకి అందరి మమ్మీ డాడీలు వచ్చి కూర్చుంటారు. మరి...నా మమ్మీ డాడీ ఇక్కడ లేరుగా. అందుకే నాకక్కడికి వెళ్లాలనిపించలేదు.'' నెమ్మదిగా చెప్పాడు.

వాసవికి ఎవరో గుండెల్లో గునపం గుచ్చినంత బాధ కలిగింది.

చిన్నబోయిన ముఖం- కాంతి లేని కళ్లు.

''అయితే ఏమయిందిరా...''

''నాకు బాగా అనిపించదు అమ్మమ్మా! సుజిత్, సమీర, యశ్వంత్ ముందంతా నాతో బాగానే ఆడుకుంటారు. వాళ్ల మమ్మీ డాడీ రాగానే వాళ్ల చెయ్యే పట్టుకొని ఉంటారు పెద్ద గొప్ప.... నా మమ్మీ డాడీ వస్తే నేనూ అలా వాళ్లతోనే ఉండేవాడిని...''

జయంత్ తల్లిదండ్రులిద్దరూ స్టేట్స్‌లో ఉద్యోగం చేస్తున్నారు. చంటిపిల్లాడితో వెళితే చూసే వాళ్లు లేరని వాడిని నెలలవాడిగా ఉన్నప్పుడే అత్తగారి వద్ద వదిలి వెళ్లింది తల్లి. వాళ్లకి వచ్చే జీతంతో అక్కడ ఆయాని మెయిన్‌టెయిన్ చేయడం చాలా కష్టం. ఎలాగూ పొద్దున్న వెళ్లిన వాళ్లు అర్ధరాత్రి వరకూ రాలేదు. రోజంతా పిల్లాడిని వదిలి ఉండక తప్పదు. అందుకని మామ్మా తాతగార్ల దగ్గరే వాడిని వదిలి వెళ్లారు. వారికి అక్కడ స్థిరపడే ఉద్దేశ్యం లేకపోయినా వెళ్లి ఆరేళ్లు అవుతోంది.

మొదటి రెండేళ్లు రెగ్యులర్‌గా వచ్చినా తరువాత ఆ చిన్న విజిట్ కోసం అంత డబ్బు ఖర్చు చేయడం ఇష్టం లేక తగ్గించేశారు.

''వీళ్లంతా నా బర్త్‌డేలు మమ్మీడాడీ పక్కన నించుని కేక్ కట్ చేస్తారు. నా బర్త్‌డే కూడా నేను బామ్మా తాతయ్యతోనే చేసుకోవాలి. నాకెంత అనిపిస్తుందో తెలుసా మామ్మా! బర్త్‌డే పొద్దున్నే మమ్మీ వచ్చి ముద్దు పెట్టి గుడ్‌మార్నింగ్ చెప్పి లేపుతుందట...రాజా వాళ్ల మమ్మీ అలాగే లేపుతుందట...సుజిత్ వాళ్ల మమ్మీ వాడి బర్త్‌డే వస్తే వన్ వీక్ షాపింగ్ చేస్తుంది. నాకేమో మామ్మ కొత్త బట్టలు కొని వేస్తుందంతే...మమ్మీ డాడీ లేకుండా నాకు కేక్ కట్‌చేయాలనిపించదు. ఎందుకు మామ్మా! ఇలాగ? మమ్మీకి నేను నచ్చనా?'' దిగులుగా అడుగుతున్న వాడిని చూస్తే హృదయం ద్రవించింది వాసవికి.

''ఛ...అదేం కాదు జయంత్! మమ్మీకి నీకన్నా నచ్చిన వాళ్లు ఎవరుంటారు? అక్కడ కష్టపడి ఆఫీస్‌కి వెళ్లి చాలా పనిచేసి బోలెడు డబ్బులు తెచ్చి నీకివ్వాలనే కదా! నువ్వేదడిగితే అది కొనివ్వాలనే కదా!''

''నిజమే మామ్మా! కానీ మమ్మీ నా దగ్గరుంటే చాలు అని చెప్పాను కదా! ఉట్టి నా బొమ్మల కోసమే మమ్మీ అంత దూరం వెళితే నిజ్జంగా నాకు బొమ్మలొద్దు మామ్మా! గాడ్ ప్రామిస్...నేను బొమ్మలు అడగను. అప్పుడైనా మమ్మీ వస్తుందా'' ఆశగా అడిగాడు.

వాడి ముఖం చూస్తుంటే ఆరోజెందుకో కన్నీళ్లు నిగ్రహించుకోలేకపోయింది వాసవి.

''మామ్మా! నా ఫ్రెండ్సంతా నన్ను వెక్కిరిస్తున్నారు. మొన్నయితే రోహిత్ ఏమన్నాడో తెలుసా? నిజంగా మీ మమ్మీ ఉందా లేక చచ్చిపోయిందా? అన్నాడు. వాడిని చితక్కొట్టానని టీచర్ నన్ను క్లాస్ నుంచి సస్పెండ్ చేసింది కూడా''

''స్కూల్ డేకి ఉండరు. బర్త్‌డేకి ఉండరు. దీపావళికి ఉండరు. నాకు ఏ ఫెస్టివల్ కూడా నచ్చట్లేదు మామ్మా! వాళ్లు నాకు చాలా గుర్తొస్తారు. మామ్మా తాతయ్యా ఉన్నా కూడా వాళ్లు లేకపోతే నాకు బాగుండదు మామ్మా! ఐ లవ్ దెమ్...ఐ మిస్ దెమ్...''

వాసవి గుండెల్లో తలదాచుకుని భోరున ఏడ్చేశాడు. వాసవి కళ్ల నుంచి జలజలా కారిన కన్నీరు వాడి తలని తడిపింది.

''కొద్ది రోజులు పోతే నువ్వు కూడా వెళ్లొచ్చు నాన్నా. ఇంకొంచెం రోజులు అంతే.'' రుద్ధ స్వరంతో చెప్పింది. చప్పున దూరం జరిగి తల అడ్డంగా ఊపాడు.

''నేను వెళ్లను మామ్మా! నేను కూడా వెళ్లిపోతే మామ్మనీ తాతయ్యనీ ఎవరు చూసుకుంటారు? అసలే నేను లేకపోతే తాతయ్య నిద్రపోడు. నేను స్కూల్ నుంచి వచ్చి మందు వేయకపోతే మామ్మ మందులు వేసుకోదు. నేను వాళ్లను విడిచి ఎప్పటికీ వెళ్లను. నేను కావాలనుకుంటే మమ్మీయే వస్తుంది. అక్కర్లేదనుకుంటే...'' వాక్యం పూర్తి చేయడానికి ఇష్టం లేనివాడిలా ఆగిపోయాడు.

''మామ్మా! అసలు మనం మన కంట్రీలో ఉండకుండా వేరే చోటికి - వేరే కంట్రీకి ఎందుకెళ్లాలి మామ్మా. నన్నిక్కడ వదిలేసి వెళ్లిపోవాలని మమ్మీకి ఎందుకు అనిపించింది? నాకు నచ్చదని నేను ఏడుస్తానని వాళ్లకి తెలియదా?''

వాడి ప్రశ్న మనసు లోతులను, మమతానుబంధాలని తాకి గుచ్చుకుంటుంటే బాధగా కళ్లు మూసుకుంది వాసవి.

ఏం చెప్పనురా... నీ కథకూ నా కథకూ తేడా ఏముందని? నిన్ను కన్నవాళ్లు నిన్ను వదిలింది -

నేను కన్నవాళ్లు నన్ను వదిలింది -

మమకారాలను కూడా కాదనుకున్నది-

సంబంధాలను కాలదన్నుకున్నది -

అన్నీ...అన్నీ కూడా ఆ నాలుగు డబ్బుల కోసమే... నీలాగే ఎన్నో రాత్రులు తపించి నేనూ ఏడిచాను. నీలాగే ఒక్కసారి చూడాలని- ఒక్కమాట వారి నోట వినాలని అల్లాడిపోయాను.

తేడా అంతా ఒకటే - నువ్వు కోరుకున్నది పొందడానికి నీకు ముందు జీవితం ఉంది!

కానీ నాకే ఒంటరితనం నీడలో మృత్యువు వెంటాడుతోంది! ఏ మలుపులో ఊపిరి ఆగిపోతుందో అని నేను- ఏనాటికైనా నీ ఆర్తి వారి గుండెని తాకదా అని నువ్వు ఎదురు చూస్తూనే ఉంటాము.

అందుకే నీదీ నాదీ ఒకటే కథ!

★

